Adfactors Public Relations
Knowledge-driven communications

PUBLICATION NAME : Surya
CITY WHERE IT APPEARED : HYDERABAD
DATE : 06|04|10
SUBJECT : MSN
PAGE NO : 07

# పరిశ్రమల అభివృద్ధికి సహకరి




ఫ్యాప్సీ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి రోశయ్య, చిత్రంలో అధ్యక్షులు హరిశ్చంద్రప్రసాద్, సూరజ్‌ప్రసాద్ అగర్వాల్, అవార్డుల కమిటీ ఛైర్మన్ అ అగర్వాల్ తదితరులు, (పక్కన)ముఖ్యమంత్రి చేతుల మీదుల ఉత్తమ పారిశ్రామికవేత్త అవార్డు అందుకుంటున్న నవభారత్ వెంచర్స్ లిమిటెడ్ అధినేత డాక్టర్ డి. సుబ్బా

మేజర్‌న్యూస్, సిటీబ్యూరో: రాష్ట్రం దేశీయ, విదేశీ పెట్టుబడు లకు అనువైన కేంద్రం అని అంతర్జాతీయ పరిశ్రమలు మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేం దుకు ఆసక్తిని చూపుతున్నాయని ముఖ్యమంత్రి రోశయ్య అన్నారు. సోమ వారం ఫ్యాప్సీ నిర్వహించిన 92వ (2008-2009) వార్షిక అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరై ముఖ్యమంత్రి ఉత్తమ పారిశ్రామికవే త్తలకు అవార్డులు అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రోశయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి సహకరిస్తుందని, రాష్ట్ర పరిశ్రమల విభాగానికి ఫ్యాప్సీ అనుబంధంగా వ్యవహరిస్తూ పారిశ్రామిక వేత్తలకు ఎల్లవేళలా సహకరించటం ఎంతో హర్షదాయకమన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి ఫ్యాప్సీ సూచిం చిన విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుద న్నారు. వ్యవసాయ, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ఈ విధానాలు అమలు చేస్తామని రోశయ్య ఉద్ఘాటిం చారు. రాష్ట్ర ప్రభుత్వం 2010-15 నూతన పారిశ్రామిక విదానాన్ని అమలు చేయడంద్వారా మరింత పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పరిశ్రమలు కోరుకున్న మేరకు విద్యుత్ సరఫరా చేయలేకపోతున్నామని, రానున్న రెండు మూడు నెలల్లో దీన్ని అధిగమిస్తామన్నారు. గత కొన్ని సంవత్సరాల్లో రాష్ట్ర అధిక వృద్ధి సాధించిందని అయితే వరదలు, కరువు, అం తర్జాతీయ మార్కెట్ పతనం ఇటువంటి అంశాలను పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్రంలోని పరిశ్రమలు, ఐటి కంపెనీలు పోషించిన పాత్ర ఎంతో కీలకమ న్నారు. వ్యవసాయరంగంపై 67శాతం ప్రజలు ఆధారపడ్డారని, ఇందుకు గణనీయమైన సాధించేందుకు జలయజ్ఞం ద్వారా ఇంకా వృద్ధి రేటును సాధిస్తామన్నారు. పారిశ్రామిక రంగం ద్వారా ప్రజలకు మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయని సిఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఇ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో అంతర్జాతీయ ఖ్యాతి లభించిందని, అంతేకాకుండా హైదరాబాద్ న రంగ రాజధానిగా గుర్తింపు రావడం ఎంతో గర్వనీయమన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు కంపెనీలతో పోటీ పడుతున్నాయని ఈ క్రమంలో పారిశ్రామిక వేత్తలు రాష్ట్ర ఆర్థిక వృద్ధి పె చర్యలు తీసుకోవాలని ఇందుకు ఆర్థిక, సాంకేతిక, వృత్తి నైపుణ్యం ద్వారా దేశీయంగా, అంత గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విద్యుత్ సమస్యతో చిన్న త మలు కొట్టుమిట్టాడుతున్నాయని, రాష్ట్ర వృద్ధి రేటు12శాతం ఉందని రాకేష్ మోహన్ కమి మేరకు రానున్న రోజుల్లో 18 శాతానికి పెరగాలన్నారు. రానున్న పదేళ్లలో రాష్ట్ర అంతర్జాతీ ఎదుగుతుందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అన్ని సహాయ స అందిస్తుందని రోశయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ఫ్యాప్సీ అధ్యక్షుడు కె.హరిశ్చంద్రప్రసా

